ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్




గురువారం 24 అక్టోబర్ 2024,
పేజీలు 04

# ఉమ్మడి జిల్లా సదస్సులను విజయవంతం చేయాలి

## రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్

**మంచిర్యాల ప్రతినిధి,23అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**




రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో అన్ని కులాల ప్రతినిధులు, అధికారులతో నిర్వహించే సదస్సులకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయం నుండి కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి బాల మాయాదేవి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కుల సమగ్ర సర్వేపై సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, సంచార జాతులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను ఆహ్వానించాలని, సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సదస్సుకు సంబంధించి అందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ పాటు సచివాలయం సంబంధిత హెల్ప్ డెస్క్ వేరుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సదస్సు రోజున జరిగే ప్రతి అంశాన్ని మినిట్-టు-మినిట్ వీడియో చిత్రీకరించాలని, శాంతి భద్రతలకు ఎలాంటి అవరోధం కలుగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సదస్సు పూర్తియిన తరువాత నిర్వహించనున్న ప్రెస్మీట్ కొరకు తగిన ఏర్పాట్లు చేయాలని, సదస్సు ఏర్పాట్ల కొరకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బందిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సదస్సు అన్ని కులాలకు సంబంధించి సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ కొరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ ఈ నెల 28న వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సుకు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజా ప్రతినిధులు,



అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించే

## సదస్సుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి

**- రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి జిల్లా కేంద్రాలలో అన్ని కులాల ప్రతినిధులు, అధికారులతో నిర్వహించే సదస్సుల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయం నుండి కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి బాల మాయాదేవి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కుల సమగ్ర సర్వేపై సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను ఆహ్వానించాలని, సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి సజీవన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ లో ఈ నెల 28న వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, శాసనమండలి సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదస్సు విజయవంతం చేసే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా చట్టాలు పై విద్యార్థులకు అవగాహన సదస్సు



2 లో

---

## మహిళ శక్తి క్యాంటీన్ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా -బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళశక్తి క్యాంటీన్ ద్వారా వాటర్ ఫాల్ కు సందర్శించడానికి వచ్చే పర్యాటకులకు మంచి భోజనం అందించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జధవ్ అన్నారు.బుధవారం రోజున బోథ్ మండలంలోని పొచ్చర వాటర్ ఫాల్ దగ్గర ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు.మహిళ శక్తి క్యాంటినులో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లు రుచికరమైన టిఫిన్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ఫాల్ కు వచ్చే పర్యాటకులకు మంచి భోజనం అందించాలని,కష్టపడితే కచ్చితంగా ఏదుగుతారని అన్నారు.జలపాతం అభివృద్ధి కోసం కృషి చేసి వీక్షకులను అన్ని సౌకర్యాలు వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



---

### మత్తు పానీయాలు సేవించి

## వాహనాలు నడపవద్దు

**ఉట్నూర్,23అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో ఆర్టీసీ అధికారులు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా




అధికారులు మాట్లాడుతూ. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని ఎలాంటి మత్తు పానీయాలు స్వీకరించి వాహనాలను నడపవద్దన్నారు. అలాగే సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమములో ఆర్టిసి అధికారులు విబిఓలు శ్రీనివాస్, మధు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా చట్టాలు పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం రామకృష్ణాపూర్ ఎస్ ఐ రాజశేఖర్ ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేసి.. విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించారు. పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు.. ఎలా ఉంటాయి. అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవాలని చాలామందికి ఆసక్తి ఉంటుంది. వారి కోసమే స్టేషన్ లో ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు వివరించారు. ఆయుధాలతో పాటు వాటి విడి భాగాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ, పోలీస్ సిబ్బంది విధులు గురించి, రికార్డ్స్ ల గురించి, నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, దర్యాప్తు, విచారణ నిందితులను పట్టుకోవడం వారిని కోర్టు ముందు హాజరు పరచడం, వారికి శిక్ష ల గురించి వివరించారు,. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి డైల్ 100, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విధులు, షీ టీమ్స్ పనితీరు, మహిళా రక్షణ కోసం ఉన్న సాంకేతిక యాప్ ల గురించి, సైబర్ నేరాలపై డైల్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహనా కల్పించారు.

## లవణ మిశ్రమ కర్మాగారం, పాలప్యాకింగ్ యూనిట్లను ఐటీడిఏ పి ఒ ఖుష్బు గుప్తా ఆకస్మిక తనిఖీ

**నిర్మల్ అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సహకారంతో తెలంగాణలోని సహకార రంగంలో పర్యావరణ హితంగా ఏర్పాటు చేసిన లవణ మిశ్రమ కర్మాగారం, పాలప్యాకింగ్ యూనిట్లను ఐటీడిఏ పి ఒ ఖుష్బు



గుప్తా బుధవారం పరిశీలించారు.విజయ మిల్క్ ప్లాంట్ నడుపుతున్న గిరిజన బాధ్యతా బృంద సభ్యులు చందు, మానసలను లవణ మిశ్రమ తయారీ, అమ్మకాల గురించి అడిగి తెలుసుకున్నారు.తదుపరి, విజయపాల ప్యాకింగ్ ప్లాంట్ను సందర్శించి,అక్కడ ఐ టీ డి ఎ ద్వారా నియమితులైన 4 గురు గిరిజన యువతకు నియామకం చేసి, ఉపాధి కల్పించారు.రోజూ పాలసేకరణ, పాలప్యాకింగ్ వివరాలు,రోజూ డెయిరీ ద్వారా రైతులకు అందిస్తున్న దానా లవణ మిశ్రమం, గడ్డి విత్తనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా, ఆమె మాట్లాడుతూ త్వరలో కాగజ్ నగర్ లో ఒక్కకూలింగ్ యూనిట్ ప్రారంభిస్తున్నామన్నారు.ఐ టీ డి ఎ ద్వారా పాఠశాలకు పాలను సత్వరం సరఫరా చేయాలని 'పంపిణీదారులు రమణారెడ్డి, నరేందర్, ప్రసాద్ లను కోరారు.ఈ సమావేశంలో మేనేజర్ దాసు నాయక్, గజారాం, సంతోష్, కాంతారావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం అందజేత

**ఇంద్రవెల్లి,23అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు రావాలని బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ ను ఉట్నూరులోని వారి నివాసంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈసందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ.. యువత ఆధ్యాత్మికత వైపు వెళ్లడం అభినందనీయమని ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. బిజెపి నాయకుడు రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం సూరు వర్ధంతి
### - ఆదివాసులు అన్నీ రంగాలలో ముందుండాలి

**పెంబి, అక్టోబర్ 23,సూర్య మేజర్ న్యూస్:**

చదువుతోనే అభివృద్ధి సాధ్యం అని ఆదివాసులు అన్నీ రంగాలలో ముందుండాలని పెంబి తాసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రామకాంత్ లు అన్నారు. బుధవారం పెంబి మండలంలోని వేణు నగర్ గ్రామంలో కొమురం సూరు 27వ వర్ధంతి సందర్భంగా ఆదివాసి నాయకులు



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు కొమురం భీం కొమరం, సూరు చూపిన మార్గంలో ఆదివాసులందరూ కొనసాగాలని చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, బడీడు పిల్లలకు బడికి పంపాలని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.అంతకుముందు ఆదివాసీ నాయకులు ఆదివాసి జెండాను ఎగరవేసి కొమరం సూరు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ గూడాలలో ఉన్న సమస్య లను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆదివాసీ నాయకులు తహసీల్దార్ లక్ష్మణ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా అధ్యక్షులు టెకం భీంరావ్,రమేష్,లక్ష్మణ్,రాజు, శ్రీనివాస్,మోహన్,రాంచందర్,గోరి పెద్దయ్య,శేఖర్,దేవరావు,ఆరెఐ శత్రుగన్ తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో విద్యార్థుల అవగాహనా కోసం ఓపెన్ హౌస్ ప్రదర్శన

**బెల్లంపల్లి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం బెల్లంపల్లి-రూరల్ సి.ఐ. సయ్యద్ అఫ్జలుద్దీన్ స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పిల్లల కోసం ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించారు. పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు.. ఎలా ఉంటాయి. అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవాలని చాలామందికి ఆసక్తి ఉంటుంది. వారి కోసమే స్టేషన్ లలో ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఆయుధాలతో పాటు వాటి విడి భాగాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిఐ మరియు హెడ్ కానిస్టేబుళ్లు పోలీస్ సిబ్బంది విధులు గురించి, రికార్డుల గురించి, నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, దర్యాప్తు, విచారణ నిందితులను పట్టుకోవడం వారిని కోర్టు ముందు హాజరు పరచడం, వారికి శిక్షల గురించి వివరించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి డయల్ 100, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది విధులు, షీ టీమ్స్ పనితీరు, మహిళా రక్షణ కోసం ఉన్న సాంకేతిక యాప్ ల గురించి, సైబర్ నేరాలపై



డయల్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి- టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ లవన్ కుమార్, తాళ్లగురిజాల హెడ్ కానిస్టేబుళ్లు అయిన అశోక్, ప్రేమ్ చంద్ , సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్టర్లలో సేవల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 23అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో ఆశా కార్యకర్తలు అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల వివరాలను రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్, వైద్యాధికారి డా. కృపాబాయి, ప్రోగ్రాం అధికారి డా. ఫయాజ్లతో కలిసి ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తాము అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు, సేవల వివరాలను రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో 651 మంది ఆశా కార్యకర్తలు పని చేస్తున్నారని, వీరికి 3 వేల 515 రిజిస్టర్లను అందించడం జరుగుతుందని, ఈ రిజిస్టర్లలో 17 రకాల వైద్య సేవలు గురించి వివరంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ ఆరోగ్య సమాచారం, అర్హులైన దంపతులు, గర్భవతులు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లల సంరక్షణ, శిశువులు-పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న పిల్లలు- వారి అందించే వైద్య చికిత్సలు, ఐరన్ మాత్రలు, మరణాల రిజిస్టర్, అసంక్రమణ వ్యాధులు- వాటి నియంత్రణకు అందించే మందులు, ప్రజలు పొందుతున్న వైద్య సేవలు, మలేరియా, బోదకాలు, డెంగ్యూ జ్వర బాధితులు-అందిస్తున్న వైద్య సేవలు, క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణపై నమోదు అవగాహన కార్యక్రమాలు పొందుపరిచి ఉంచడం జరిగిందని, తదితర అంశాల సంబంధిత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రిజిస్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ద్వారా ఆశా కార్యకర్తలకు అందించాలని, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని గర్భిణుల వివరాలు నమోదు చేసి సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని, అవసరమైన మందులు, పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రసవం కొరకు గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. అనిల్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, 23అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సరుకులు పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని



నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎ.ఎస్.ఓ. వేణులతో కలిసి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, రేషన్డీలర్ల సంఘం ప్రతినిధులు, రేషన్డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన రేషన్కార్డు లబ్ధిదారులకు బియ్యం, సరుకులు సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. చౌకధరల దుకాణంలో లభించే సరుకుల వివరాలు, నిల్వలు, ధరల వివరాలు ప్రదర్శించాలని, రేషన్షాప్ డీలర్ సంబంధిత రేషన్షాప్ నంబర్, చిరునామా, మొబైల్ నంబర్ నోటీస్ బోర్డులో ఉంచాలని తెలిపారు. సరుకులు పంపిణీ సమయంలో డీలర్ ఖచ్చితంగా ఉండాలని, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని రేషన్షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ప్రజల ధైర్యమే పోలీసులు



**తలమడుగు అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**
పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి ప్రజాక్షేత్రంలో రక్షణగా ప్రజల ధైర్యంగా నిలబడే పోలీసులను ఎప్పుడు మనం గుర్తుంచుకోవాలని తలమడుగు మండల విద్యాధికారి వెంకట్ రావు అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను తలమడుగు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై అంజమ్మ ఆధ్వర్యంలో బుధవారం పురస్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వెంకట్ రావు హాజరయ్యారు. ఎస్సై అంజమ్మ మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ,వాన,పగలు,రాత్రి లేకుండా ప్రజల కోసం జీవించి మరణించేది పోలీసులు ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం అందరి



బాధ్యతపోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇచ్చేది,సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి మురళీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సి ఇ ఆర్ క్లబ్ లో చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్

**శ్రీరాంపూర్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో గల సి ఇ ర్ క్లబ్లో బుధవారం చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న 290 క్వార్టర్లకు గాను 532 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 107 మంది ఉద్యోగులు చేంజ్ ఆఫ్ క్వార్టర్ లో క్వార్టర్లను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ పి అరవింద రావు సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## అంతర్జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం

**భైంసా టౌన్,అక్టోబర్ 23,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ 40 మైక్రాన్ ల కంటే తక్కువగా ఉన్న




ప్లాస్టిక్ ను కళాశాలలో నిషేధించామని తెలియజేసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.అనంతరం కళాశాలలో నిర్వహించిన క్విజ్,ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్న శాస్త్ర విభాగం అధిపతి రఘునాథ్,ఆచార్యులు పిజిరెడ్డి,రవికుమార్,పవన్ పాండే,శంకర్,ఓం ప్రకాష్,సంతోష్,హర్ష సుల్తానా,శ్రావణ్య ,రాజయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీకాలపై అవగాహన...హెచ్ఐవో రవిదాస్

**వాంకిడి అక్టోబర్ 23సూర్య మేజర్ న్యూస్**
వాంకిడి మండలంలోని ఖిరిడి ఉప ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు. చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా తీసుకోవల్సిన టీకాల అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం విశిష్టత గురించి వివరించారు. వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత, వ్యాధులు దరిచేరకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ పెందూర్, ఏఎన్ఎం కృష్ణ కుమారి, ఎమ్ఎల్ఎచ్పి సౌమ్య పాల్గొన్నారు.



## ప్రమాదకర మలుపుల వద్ద పిచ్చి మొక్కల తొలగింపు



**కడెం,అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగానే ప్రమాదకర మూలమలుపుల వద్ద ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామని కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. బుధవారం కడెం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ సమీపంలో గల ప్రమాదకర మూలమలుపు వద్ద గ్రామస్తుల సహకారంతో పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డుకు ఇరువైపుల బ్లేడు బండి సహాయంతో చదును చేయించారు. ఇటీవల ధర్మాజీపేట్ మూలమలుపు వద్ద 2 ప్రమాదాలు జరిగాయని ప్రమాదాల నివారణలో భాగంగ మూలమలుపు నుండి ధర్మాజీపేట్ వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న అధికారికి సన్మానం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో అక్టోబర్ నెలలో పదవి విరమణ పొందుతున్న సర్వే జనరల్ మేనేజర్ జైనుల బుద్దిన్ ని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, జనరల్ మేనేజర్ సర్వేగా పనిచేసిన జైనుల బుద్దిన్ అభినందనీయులని, వారు సమస్త అభివృద్ధికి కృషి చేశారని, పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆరుగురు ఆరోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ , ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అనాధ వృద్ధాశ్రమ వెల్ఫేర్ సొసైటీకి

## శాంతినికేతన్ విద్యార్థుల విరాళం




**కడెం,అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లాలో ఆర్. కె .బ్యారెక్స్ సిసిసి టౌన్ నస్పూర్లో గల శ్రీ సాయి అనాధ వృద్ధాశ్రమ వెల్ఫేర్ సొసైటీ కు నిర్మల్ జిల్లాలోని కడెం మండలం లింగాపూర్ గ్రామంలో గల శాంతినికేతన్ విద్యాలయంనకు చెందిన విద్యార్థులు 18 వేల 941 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాంతినికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ నితిష విజయ్, ప్రిన్సిపాల్ పద్మాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### భూదాత రాథోడ్ గులాబ్ ను

## సన్మానిస్తున్న గ్రామస్తులు

**వాంకిడి అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని సడగూడ గ్రామంలో మల్టీపర్పస్ సెంటర్ భవన నిర్మాణానికి భూదానం చేసిన రాథోడ్ గులాబ్ ను బుధవారం ఆ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పీఎం జన్మన్ పథకంలో భాగంగా రూ.60 లక్షలతో మంజూరైన మల్టీపర్పస్ సెంటర్ భవనాన్ని సడగూడ గ్రామంలో నిర్మించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి 5 గుంటల భూమిని దానం చేసిన రాథోడ్ గులాబ్కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ ఆత్రం గుండయ్య, మాజీ సర్పంచ్ సీడం అన్నిగా, గ్రామస్తులు సీడం భీము, ఆత్రం భగ్వంరావు, సీడం మారు, ఆత్రం భీము, రాథోడ్ ప్రభు. తదితరులు పాల్గొన్నారు.



# వెలుగునిచ్చారు వెళ్లిపోయారేంటి సార్...





**తలమడుగు అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

ఏజెన్సీ ప్రాంతమైన తలమడుగు మండలాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచడంలో భాగమయ్యే విద్యుత్ గత ఆరు సంవత్సరాలుగా మండలంలో విద్యుత్‌కు సంబంధించిన అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎలాంటి కోతలు విధించకుండా ఎక్కడ కరెంటు సమస్య వచ్చిన అక్కడ చటుక్కున వాలిపోయే మండల విద్యుత్ అధికారి సతీష్ కుమార్ బదిలీలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ కు వెళ్లిపోవడంతో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆదివాసి ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు మండల వాసులు శాలువాలతో సత్కరించి ఘనంగా మండలంలోని సుంకిడి రైతు వేదిక ప్రాంగణంలో వీడ్కోలు పలకడం జరిగింది. గుట్టపై ఉన్న గ్రామాలకు ఎప్పుడు అందించలేనంత కరెంటును అందించి ట్రాన్స్ఫార్లను ఎక్కించి ఎన్నో విద్యుత్ స్తంభాలను వేయించి ఈరోజు మా జీవితాల్లో మా పొలాల్లో వెలుగులు నింపిన ఏఈ బదిలీపై వెళుతున్నాడని తెలిసిన మరుక్షణమే వందలాది సంఖ్యలో ఆదివాసీలు తరలి వచ్చి ఘనంగావీడ్కోలుపలికి ఆయనసేవలు చిరాస్మరణీయమంటూ వారిని ఘనంగా సత్కరించారు. మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ మరచిపోలేని సేవలు అందించి ఎన్నో గ్రామాలకు విద్యుత్ అందించి మా మండల అభివృద్ధిలో తన వంతుగా కృషిచేసిన ఏఈ సతీష్ కుమార్‌ను తలమడుగు మండలం ఎప్పటికీ మర్చిపోకుండా గుర్తుంచుకుంటుందని తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఏఈ సతీష్ కుమార్ మాట్లాడుతూ తలమడుగు మండలం నా కన్నతల్లి లాంటిదని ఇక్కడికి వచ్చాక ప్రతి ఒక్కరు ఎంతో ఆప్యాయతతో నన్ను పలకరిస్తూ ఓ కుటుంబ సభ్యుల నన్ను చూసుకొని ఆరు సంవత్సరాల పాటు ఈ మండలంలో అన్నలాగా ఓ తమ్ముల్లాగా సొంత ఇంటి మనుషుల చూసుకొని నాకు సహకరించిన మండల వాసులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు పాత్రికేయులకు నేనెప్పుడూ రుణపడి ఉంటానని తెలియజేశారు. మండల అభివృద్ధిలో విద్యుత్‌కు సంబంధించి కోట్ల రూపాయల నిధులతో సమస్యలు పరిష్కరించడం జరిగిందని ప్రభుత్వాలు సైతం సహకరించి మండల అభివృద్ధికి దోహద పడిందని ఈ మండలాన్ని విడిచిపెట్టి వెళుతున్నందుకు బాధగా ఉన్న ఈ మండలాన్ని ఈ ప్రజలను నేనెప్పుడూ మర్చిపోలేను అంటూ ఆప్యాయంగా కంటి నిండా నీళ్లతో ఆనంద భాష్పాలతో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆశీస్సులు మీ ప్రేమ మీ అనురాగాలు ఇలాగే ఉండాలని నేను ఇక్కడ ఉన్నా లేకున్నా ఈ మండలనీ ఎప్పుడైనా నేను తోడుగానే ఉంటానని హామీ ఇచ్చారు. మండలానికి కొత్త ఏఈ గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించరు వారిని కూడా మండల వసూలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ అధికారి నాయకులు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి బాబన్న నాయకులు రాజేశ్వర్ వెంకన్న ప్రవీణ్ రెడ్డి రఫిక్ అశోక్ జ్ఞానేశ్వర్ ఆదివాసి నాయకులు మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో
## అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ



**ఇచ్చోడ అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన గురుకుల (బాలుర) పాఠశాలలో నూతనంగా అదనపు గదుల నిర్మాణానికి రూ. 45 లక్షలతో ఎంపీ గోడం నగేష్ తో కలిసి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. సిద్దార్థ్ అనే యువకుడు ఎమ్మెల్యే చిత్రపటాన్ని పెన్సిల్ ఆర్ట్ ద్వారా వేసి ఎమ్మెల్యేకి అందజేసి అభిమానాన్ని చాటాడు. యువకుడిని ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ



కళాశాలను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల మంజూరు చేసిందని అన్నారు. రానున్న రోజుల్లో సొంత భవనముతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాలేజి లెక్చరర్లు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్రమంగా పశువులను
## తరలిస్తున్న వాహనం పట్టివేత

**వాంకిడి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు



ఎస్సై ప్రశాంత్ తెలిపారు. కెరామేరి మండలానికి చెందిన షేక్ తాజుద్దీన్ అనే వ్యక్తి వాంకిడి నుంచి కెరమెరికు బొలెరో వాహనంలో పశువులను తరలిస్తుండగా ఇందాన్ని ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడ్డట్టు తెలిపారు. తరలిస్తున్న పశువులకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాహనం సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పశువులను కాగజ్నగర్ గోషాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### పేదల ఆరోగ్యం కోసం
## అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి..ఆడే గజేందర్

**నేరడిగొండ, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తేజపూర్ గ్రామానికి చెందిన ఏలేటి మనోజ్



రెడ్డికి వైద్య సహాయం చేయవలసిందిగా అడిగిన వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ పథకం కింద రెండు లక్షల యాభై వేలు రూపాయలు మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అందజేశారు. కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సహాయం కోసం పది లక్షల రూపాయల వరకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఖర్చులకు అందించి పేద ప్రజలకు బాధితులకు అండగ నిలుస్తుందని పేర్కొన్నారు.

### ఆధునికరించిన ఏరియా
## ఇంజనీర్ కార్యాలయం, ఫైనాన్స్ విభాగం



**శ్రీరాంపూర్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఆధునికరించిన ఏరియా ఇంజనీర్ కార్యాలయము, ఫైనాన్స్ విభాగమును జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు, మారుతున్న కాలానికి అనుగుణంగా, అధునాతన వసతులను కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా, కార్యాలయంలోని విభాగాలను ఆధునికరించడం జరిగిందని తెలియజేశారు. వీటిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ఎస్ ఓ టు జి ఎం ఎం సత్యనారాయణ, ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్ ,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



### కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని
## పరిశీలించిన ప్రత్యేక అధికారి

**చింతలమానేపల్లి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు కస్తూరిబా బాలికల విద్యాలయంను సందర్శించి 10 వ తరగతి విద్యార్థుల నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణ, వంటగది, భోజనాలయము పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలకు ప్రహారిగోడ, ఆటస్థలం కావాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలపడంతో అట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. విద్యార్థులకు కావలసిన ఆట వస్తువులు ఎం.పి.డి.ఓ సమన్వయంతో సమకూర్చుతామని తెలిపారు. వారి వెంట కె. ప్రసాద్ ఎం.పి.డి.ఓ, సుధాకర్ రెడ్డి, ఎం.పి.ఓ, ఆసిఫ్ అలీ, కార్యదర్శి ఉన్నారు.

